# 9

# మన ప్రధాన యాజకుడు శ్రేష్ఠుడు

## (4:14-5:10)

హెబ్రీ పత్రిక యొక్క ప్రధాన ఉద్దేశములలో యేసుని ప్రధాన యాజకత్వం ఒకటి. యేసుని ప్రధాన యాజకత్వము (2:17; 3:1) మరియు అహరోను, ఇతర లేవీ యాజకుల కంటే యేసుని యాజకత్వం శ్రేష్ఠమైనదన్న విషయాన్ని అనేక వాక్య భాగాలలో చూచాం. కనికరం చూపే ప్రధాన యాజకుడు యేసుగా ఇంతకు ముందే మనం ఒక వాక్యభాగమును చూశాము:

> ఆకాశమండలముగుండ వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు. గనుక మనము ఒప్పుకొనినదానిని గట్టిగా చేపట్టుదము. మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము (4:14-16).

4:14లోని మాటను ప్రత్యేకంగా పరిశీలించండి: "దేవుని కుమారుడైన యేసు అను *గొప్ప ప్రధానయాజకుడు మనకు ఉన్నాడు*" (నొక్కి చెప్పింది నాది). హెబ్రీయులకు 10:21లో యేసు "గొప్ప ప్రధానయాజకుడు"[1] అని పిలువబడ్డాడు. యేసు *గొప్ప* ప్రధాన యాజకుడు[2] ఎందుకంటే ...

- *ఆయన ఆకాశమండలము గుండ వెళ్లాడు* (4:14). ఈ లోకపు ప్రధాన యాజకులు ప్రవేశించిన అతి పవిత్ర స్థలం ("అతి పరిశుద్ధ స్థలము"; NIV), కానీ యేసు ఆకాశమండలముగుండ పరలోకము వెళ్ళాడు (9:24).
- *ఆయన బలహీనతలయందు కనికరము చూపగలవాడు* (4:15). ఈ లోకపు ప్రధాన యాజకుల విషయములలో యిది నిజం కాదు.
- *ఆయన పాపరహితుడు* (4:15). లోకపు యాజకులకు ఈ లక్షణం లేదు (చూడు 5:3).
- *ఆయన కృపను అందించువాడు.* లోకపు యాజకులు ధర్మశాస్త్రమును, తీర్పును అందించారు కానీ, కృపను కాదు. కానీ యేసు "సమయోచిత సహాయము కొరకు" కృపను అందిస్తున్నాడు (4:16).

ఈ లోకపు ప్రధాన యాజకత్వము కంటే యేసు ఎందుకు *గొప్ప* ప్రధానయాజకుడు అన్న ప్రశ్నకు హెబ్రీయులకు 5:1-10 మరి కొన్ని కారణాలను అందిస్తుంది. (ఈ కారణాలను గురించి పాఠం చివరిలో మనం చర్చించుదాము.) ఇది పత్రికలో మనకు కనబడే మూడవ "వాదన." క్రీస్తుని శ్రేష్ఠ యాజకత్వము గురించి నేపథ్య చర్చను ఇది అందిస్తుంది.[3] 5:11-


6:20లోని హెచ్చరిక మరియు ప్రోత్సాహత తరువాత, 7:1–10:18లో యేసుని యాజకత్వం గురించిన సుధీర్గ చర్చకు ముందు వీటిని గురించిన చర్చకు ఈ వాక్యభాగం మనలను సిద్ధపరుస్తుంది.

### ప్రధానయాజకుడు

హెబ్రీ గ్రంథకర్త యేసుని ప్రధానయాజకునిగా పోల్చి చెప్పినప్పుడు ఇది అతని పాఠకులైన యూదా క్రైస్తవులకు సాదృశ్యం చక్కగా అర్థమవుతుంది; కానీ మనలో ఎక్కువ మందికి అర్థంకాదు. యాజకులు, ప్రధానయాజకుల సంబంధిత ఆధార వ్యవహారములు మనకు వ్యక్తిగతంగా తెలియవు. ఇది మన అనుభవంలోనివి కావు. హెబ్రీ పత్రిక ఎక్కువగా పాత నిబంధన యాజకత్వమును ఉదహరిస్తుంది. కాబట్టి, అలాగే, మనకు యాజకత్వమును గురించిన అవగాహన కొద్దిగానే ఉంది కాబట్టి కొన్ని విషయాలు చెప్పబడ్డాయి – ప్రత్యేకించి, పాత నిబంధన ప్రధానయాజకుని గురించి కొన్ని వ్యాఖ్యానాలు ఇయ్యబడ్డాయి.

#### ప్రత్యేక వంశములు

మొదటి ప్రధానయాజకుడు మోషే సోదరుడైన అహరోను, ఇతడు లేవీ వంశంనుండి వచ్చాడు. తరువాత ప్రధానయాజకుడు అహరోను యొక్క జ్యేష్ఠకుమారుడు. ఈ యాజకత్వపు క్రమం జ్యేష్ఠులనుండి జ్యేష్ఠులకు వస్తుంది.[4] అహరోను యొక్క ఇతర సంతతివారు యాజకులుగా వ్యవహరించగా, లేవీ గోత్రంలోని ఇతరులు యాజకులకు సహాయకులుగా వ్యవహరిస్తూ వచ్చారు.




#### ప్రత్యేక విధులు

ప్రధానయాజకుడు ఇశ్రాయేలీయుల మతనాయకుడు వారికి దేవుని చేత ఏర్పరచబడిన సామాజిక నాయకుడు లేనప్పుడు అతడే ప్రజలకు ప్రధాన నాయకుడుగానున్నాడు.

ప్రధాన యాజకునికి సాధారణ యాజక కార్యములు, విధులుంటాయి (చూడు నిర్గమకాండము 25:30; 27:20, 21; లేవీయకాండము 6:14, 15; 13:2–59;

ద్వితీయోపదేశకాండము 17:12). ఇందులో భాగంగా యాజకులు, వారి పనులను పర్యవేక్షించడం అతని ప్రాథమిక భాద్యత.

ప్రధాన యాజకునిగా అతనికి ఇంకా ప్రత్యేక విధులున్నాయి. అతడు ఇశ్రాయేలు గోత్రముల పేళ్ళుగల న్యాయ విధాన పతకమును ధరించినప్పుడు (చూడు నిర్గమకాండము 28:29), అతడు దేవునికి ఇశ్రాయేలీయులకు మధ్యవర్తిగానున్నాడు. అతడు మాత్రమే ఊరీము, తుమీమును సంప్రదించాలి[5] (చూడు నిర్గమకాండము 28:30). వాటిద్వారా వచ్చిన ఏ నిర్ణయమైనా ఇశ్రాయేలు విధేయత చూపించవలసిందే (సంఖ్యాకాండము 27:20, 21).

**ఒక ప్రత్యేక దినం**

ప్రధాన యాజకునికి ఉన్న ప్రత్యేక ప్రాముఖ్య విధి ఏమిటంటే ప్రాయశ్చిత్త దినమున విధి నిర్వహించడం. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే ఆ దినమున ప్రధానయాజకుడు తన నిమిత్తం మరియు ఇతరుల నిమిత్తం రెండు వేర్వేరు బలులను అర్పించవలసియుంటుంది. అతడు ప్రాయశ్చిత్త బలి రక్తమును తీసుకుని అతి పరిశుద్ధ స్థలములోని నిబంధన మందసముపై చల్లవలసి యుంటుంది. ఒక్క ప్రధానయాజకుడు మాత్రమే సంవత్సరానికి ఒకసారి అతిపరిశుద్ధ స్థలములోకి, ఈ పరిశుద్ధ దినాన వెళ్ళవలసియుంటుంది. హెబ్రీ పత్రికలో ఈ ప్రాయశ్చిత్తపు దినమును గురించిన ప్రస్తాపనలు విరివిగా ఉన్నాయి కాబట్టి ఆ దినమున ఏం జరుగుతుందన్న విషయము పై కొంత అవగాహన ఉండడం మంచిది (చూడు లేవీయకాండము 16).

## ప్రధాన యాజకుని అర్హతలు

ఒక ప్రధానయాజకునికి ఉండవలసిన అర్హతలు మరియు వాటిని యేసు ఎలా కలిగియున్నాడన్న విషయాన్ని హెబ్రీయులకు 5:1–10 తెలియజేస్తుంది.[6] మన వాక్య భాగంలో చెప్పబడిన అర్హతలు ఇలా వివరించబడ్డాయి: (1) మనుష్యులలోనుండి పిలువబడినవాడు, (2) మనుష్యుల నిమిత్తము తాలిమిగలవాడైయున్నాడు, మరియు (3) ఆయన పిలుపు మనుష్యుల వలనైనది *కాదు*.

**లోకపు ప్రధానయాజకుడు (5:1–4)**

(1) *మనుష్యులలోనుండి పిలువబడినవాడు.* ప్రజల పక్షాన దేవునికి బలులర్పించుటకు ప్రధానయాజకులు "మనుష్యులలోనుండి" ఏర్పరచబడినవారు. దేవదూత ప్రధాన యాజకుడు కాలేడు. ప్రత్యేకించి, ప్రధాన యాజకుడు లేవీ గోత్రపువాడై, అహరోను సంతతి వాడైయుండాలి.

(2) *మనుష్యుల నిమిత్తము తాలిమిగలవాడు.* తమ పాపములను బట్టి అర్పణలను తీసుకువచ్చే ప్రజల పట్ల ప్రధానయాజకుడు తాలిమిగలవాడైయుండాలి (2ఎ వ.). అతనలా కాకపోయుంటే, అతడు వారి తరపున మంచి ప్రతినిధికాలేడు, ప్రజలను గురించిన తాలిమి ప్రధానయాజకునికి అవసరం. ఎందుకంటే, ఒక మనుష్యునిగా (1 వ.), తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజల బలహీనతలను అతడు సహానుభవించియుంటాడు (2బి వ.). ఇందుకు సాక్షాత్కారంగా, ప్రధానయాజకుడు ఇతరుల పాపముల నిమిత్తం బలి అర్పించుట కంటే

ముందుగా తన గురించి తాను ప్రాయశ్చిత్త దినమున బలి అర్పించవలసియుంటుందని గ్రంథకర్త పేర్కొంటున్నాడు (3 వ.).

(3) *ఆయన పిలుపు మనుష్యుల వల్లనైనది కాదు.* ప్రధాన యాజకుడు తనకు తానుగా గాకుండా, దైవికముగానే నియమింపబడినవాడు (4 వ.). ప్రధాన యాజకత్వం ఎలా కొనసాగింపబడాలన్న విషయంపై ధర్మశాస్త్రం చాలా నిర్దిష్టంగా చెప్తుంది. సరియైన వంశక్రమము ప్రాముఖ్య అర్హత. ఒక వ్యక్తి ఇశ్రాయేలీయుడైనా గాని, తాలిమి గలవాడైనాగాని, ప్రధాన యాజకునిగా సరిపోకపోవచ్చు.

**గొప్ప ప్రధాన యాజకుడు (5:5–10)**

చెప్పబడిన మూడు లక్షణాలు యేసులో ఉన్నాయి. నిజానికి, ఈ లోకపు ఏ ప్రధాన యాజకుని కంటెను యేసునికి ఈ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఎప్పటిలానే హెబ్రీ గ్రంథకర్త ఈ అర్హతలను కొంచెం అటు ఇటుగా ఇచ్చాడు.

(3) *ఆయన పిలుపు మనుష్యుల వల్లనైనది కాదు.* యేసు *తనకుతానుగా గాకుండా, దేవుని చేత ప్రధాన యాజకునిగా నియమించబడ్డాడు* (5, 6 వచనాలు). ఇందుకు రుజువుగా, గ్రంథకర్త యాజకత్వమునకు కుమారత్వమును జోడించి రెండు పాత నిబంధన వాక్య భాగములను ఉదహరిస్తున్నాడు (కీర్తలు 2:7; 110:4).

(2) *ప్రజల పట్ల తాలిమి కనికరం కలవాడు.* యేసు కనికరంగల ప్రధానయాజకుడు (7–10 వచనాలు; చూడు 2:17; 4:14–16). మనం అనుభవించిన దాన్ని ఆయన అనుభవించాలి కాబట్టి "మన బలహీనతలయందు మనతో సహానుభవము కలవాడైయున్నాడు" (4:15). దీనికి రుజువుగా, హెబ్రీ గ్రంథకర్త గెత్సెమనే తోట, దాని తరువాత పరిస్థితులను వివరిస్తున్నాడు. ఆయన దేవుని కుమారుడు అన్న సత్యం (5:5) ఆయన శ్రమలను అనుభవించడానికి, దాని పర్యవసానాలను పూర్తిగా అనుభవించడానికి అడ్డుకోలేదు (8 వ.).

(1) *మనుష్యులలోనుండి పిలువబడినవాడు.* ఒక మనుష్యునిగా యేసు బాధలను అనుభవించాడు. ఆయన "శరీరధారియైయున్న దినములలో" (7 వ.) శ్రమను అనుభవించాడు. ఈ ప్రత్యేక అర్హత యేసును మనకు మధ్యవర్తిని చేసింది (1 తిమోతి 2:5).

**గొప్ప ప్రధాన యాజకుడు**

ప్రధాన యాజకత్వపు అర్హత విషయంలో ఈ లోకపు ప్రధాన యాజకుల కంటె యేసు గొప్పవాడు (శ్రేష్ఠుడు) అని వాక్య భాగంలో స్పష్టం చేయబడింది.

- అతడు అహరోను జ్యేష్ఠ కుమారుడు కాదుగాని దేవుని కుమారుడు (5:5).
- ప్రధాన యాజకుడగుటకు ఆయన *సంపూర్ణ సిద్ధిపొందాడు* (5:9ఎ).
- అహరోను యాజకత్వమువలె ప్రజల పాపములకు తాత్కాలిక నివారణను గాక, తనకు విధేయులైన వారికి "నిత్య రక్షణను" అందిస్తున్నాడు (5:9బి).
- మేలైన వంశక్రమమైన మెల్కీసెదెకు క్రమము చొప్పున ఆయన మన ప్రధాన యాజకుడయ్యాడు (5:6, 10). దీని అర్థం ఏమిటి? మరొక హెచ్చరిక వాడిన తరువాత గ్రంథకర్త దీనిని చర్చిస్తున్నాడు.

కాబట్టి మన ప్రధాన యాజకుడైన యేసు క్రీస్తు *శ్రేష్ఠుడు!*

---

### ఉపదేశకులకు సూచన

పాత నిబంధనలో ప్రధానయాజకుడు సాధారణ సమయాల్లో ఇతర యాజకులవలె "సాధారణ" దుస్తులనే ధరిస్తాడు. అయితే, ప్రధాన యాజకుడు మాత్రమే చేయదగిన విధి సమయంలో అనగా ప్రాయశ్చిత్త దినమున అతడు ప్రత్యేక ఊదారంగు వస్త్రమును ధరిస్తాడు (చూడు నిర్గమకాండము 28:31–35). ప్రతిష్ఠిత దినమున, ఆ దినమునకు ఉద్దేశించిన ప్రతిష్ఠిత సన్న నార దుస్థులను ధరిస్తారు (లేవీయకాండము 16:4, 11–23).

---

సూచనలు

[1]హెబ్రీయులకు 10:21లో KJVలో "ప్రధానయాజకుడు" అని వ్రాయబడింది. కానీ, గ్రీకు వాక్య భాగంలో "ప్రధాన" (*arche*) అను మాటకు బదులు "గొప్ప" (*megas*) అనే మాట వాడబడింది. [2]పాత నిబంధనలో ప్రధానయాజకునిలో వాడబడిన "ప్రధాన" అను పదం (*gadol*) "గొప్ప" అని కూడ అర్థంలో వాడబడింది. క్రొత్త నిబంధనలో ప్రధానయాజకుడు (*archiereus*)కు వాడబడిన గ్రీకు పదం "ప్రధానయాజకుడు" అన్న అర్థాన్ని ఇస్తుంది. యేసు మాత్రమే "గొప్ప" [*megas*] "ప్రధాన యాజకుడు" [*archiereus*] అని పిలువబడ్డాడు. [3]మొదటి పాఠంలోని విషయ సూచికను గమనించండి. [4]అయితే, శరీరిక లోపం జ్యేష్ఠకుమారున్ని తిరస్కరించేలా చేస్తుంది. అంతేగాక, జ్యేష్ఠుడు ఎన్నో విధాలుగా అనర్హుడు అవుతాడు (కన్యను వివాహమాడకపోవడం వంటివి). [5]ఒక నిర్దిష్ట పరిస్థితిలో దేవుని చిత్తమును గ్రహించుటకు వాడబడే సాధనం "ఊరీము, తుమీము." [6]ఈ పాఠములోని చార్టు లేదా పట్టికను చూడు.

| ప్రధాన యాజకుని అర్హతలు | అర్హతకు గల కారణం | యేసుని సత్యత | మనకు కలిగే ప్రతిఫలము |
|---|---|---|---|
| మనుష్యులలోనుండి పిలుపు (5:1) | దేవునికి అర్పణలు చెల్లించుటలో ప్రజల పక్షాన విజ్ఞాపన కర్త | మనుష్యుడు (5:7ఎ) | యేసు మన మధ్యవర్తి (చూడు 1 తిమోతి 2:5) |
| ప్రజల పట్ల కనికరం (5:2) | ప్రజలను దేవుని ఎదుట ప్రాతినిధ్యం వహించుటకు సహానుభవము కలిగియుండుట | కనికరం చూపే ప్రధాన యాజకుడు (5:7–10) | యేసుతో మనతో సహానుభవము గలవాడు (చూడు హెబ్రీ. 4:14–16) |
| పిలుపు ప్రజల వలనైనది కాదు (5:4) | విధి నిర్వర్తించుటకు దేవుని చేత నియమించబడడం | దైవికంగా నియమించబడినవాడు (5:5, 6) | యేసుని బలి అంగీకరించ బడింది; ఆయనకు విధేయత చూపించు వారికందరికీ రక్షణ విస్తరింపజేయబడింది |